# సుచరిత

**–రేగులపాటి కిషన్‌రావు**

**ముం**దు హాలులో కూర్చుని టీవీ చూస్తున్న అక్క అనసూయకు ఆల్బమ్ ఇచ్చి 'జమ్ము కాశ్మీర్ టూర్ వెళ్లినప్పటి ఫొటోలు చూస్తూ ఉండండి' అని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయింది శారద.

అనసూయ ఆల్బమ్ విప్పగానే శ్రావ్య టి.వి. ఆఫ్ చేసి తల్లి పక్కకు వచ్చి తనూ ఆల్బమ్ చూడసాగింది. పేపర్ చదవడంలో మునిగిపోయిన చంద్రం అక్కడి నుంచి కదలలేదు. ఇంతలో పక్కింటి నుంచి శ్రావ్యమైన గొంతు నుంచి అమృతధారలు ప్రవహించి వస్తున్నట్టుగా వినబడసాగింది పాట.

"ఆ పక్కింటి అమ్మాయి ఎంత శ్రావ్యంగా పాడుతూ ఉందో వింటున్నావా అమ్మా!" పేపర్ చదువుతున్న చంద్రం దానిని పక్కన పడేసి అన్నాడు.

"నిజమేరా, ఆ అమ్మాయి గొంతులో అమృతం ఉందేమో" తల్లి అనసూయ ఆనందపడుతూ అంది.

"నిజంగానే అమృతం ఉండి ఉంటుంది" చంద్రం చూపు శూన్యంలోకి విసిరేసి ఆ అమ్మాయి పాటనే వింటున్నాడు.

"ఆ అమ్మాయి పాట నీకు అంతగా నచ్చిందా అన్నయ్యా!" అంది శ్రావ్య.

"ఏం నీకు నచ్చలేదా?"

"నాకు నచ్చడం వేరు. నేను గాయకురాలిని కాదు గదా. మహా అయితే శ్రోతను. నీకైతే స్వర మాధుర్యం ఉంది. సంగీత పరిజ్ఞానం ఉంది. గాయకుడవనే పేరు ఉంది. అందుకే నీకు ఆ అమ్మాయి పాట నచ్చిందా అంటున్నాను. అసలు నీకు నచ్చింది ఆ అమ్మాయి పాటనా? లేక ఆ అమ్మాయా" కొంటెగా చూస్తూ అంది శ్రావ్య.

"నేను ఇప్పటికీ ఆ అమ్మాయిని చూడనే లేదు తెలుసా!... కాని నేను పెళ్లి చేసుకుంటే ఇలా శ్రావ్యంగా పాడగలిగే అమ్మాయినే చేసుకుంటాను తెలుసా!" చంద్రం నవ్వుతూనే అనేశాడు.

శారద హాలులోకి వస్తూ అంది "ఆ పాట పాడేది మన పక్కింటి అమ్మాయే. పేరు సుచరిత. మంచి పిల్ల. మంచి గాయని. మంచి పిల్లవాడు దొరికితే ఈ వేసవిలోనే ఆమెకు పెళ్లిచేసే ప్రయత్నంలో ఉన్నారు ఆమె తల్లిదండ్రులు. నేను స్నానం చేసి వచ్చి వివరంగా చెప్తాను" అని చెప్పి శారద అక్కడనుంచి ఇంటి వెనుక ఉన్న బాత్‌రూమ్ వైపు వెళ్లిపోయింది.

శ్రావ్య మళ్లీ సంభాషణ ప్రారంభిస్తూ అంది. "అన్నయ్యా! నువ్వు ఈ గాయకురాలునే పెళ్లి చేసుకుంటే బాగుంటుందేమో ఆలోచించు"

"ఏమిటే అనాలోచితంగా మాట్లాడేస్తున్నావు" అంది తల్లి.

"లేదమ్మా నేను ఆలోచించే మాట్లాడుతున్నాను. అన్నయ్య గాయకురాలిని పెళ్లి చేసుకుంటేనే బాగుంటుంది." అన్నయ్య ఎం.కామ్. చేసినా కామ్‌గానే ఉంటున్నాడు అనుకుంది మనసులో.

"అసలు నీకు బుద్ధుందా? నీకు బి.కాం. ఫైనల్ పరీక్షలు అయినప్పటి నుంచి సంబంధాలు తెస్తుంటే వరుడు గురించి లక్ష ప్రశ్నలు వేస్తున్నావు. మరి అన్నయ్య విషయం అలా కాదా?"

"అన్నయ్య ఆ అమ్మాయి పాటనే ప్రేమిస్తున్నాడని నేననుకోవడం లేదమ్మా. అసలు.. అన్నయ్య ఆ అమ్మాయినే ప్రేమిస్తున్నాడని నా అనుమానం."

"నీ అనుమానానికి ఆధారం లేదు. నేను ఆ

## సంప్రదాయం

**మ**మ్మీలో లేదు మమత
డాడీలో శూన్యం ఘనత
సిస్టర్‌లో లేదు మమకారం
బ్రదర్‌లో పెరిగె భారం
అమ్మలోనే వుంది అనురాగం
నాన్నతో స్నేహ సంబంధం
అక్కలోనే ఆత్మీయత
అన్నలోనే ఆలంబన
ఓ తెలుగు తమ్మీ
మరువకురా కన్నా
నిలుపుకోరా చిన్నా
కుటుంబ సంప్రదాయాన్నీ
బాంధవ్య బంధాన్ని

**–నెల్లుట్ల శ్రీనివాసరావు**

అమ్మాయి పాట విన్నానే గాని ఆమెను చూడనే లేదు తెలుసా"

"ఆ అమ్మాయి వాళ్లది ఏం కులమో ఏమిటో?"

"కులాంతర వివాహం చేసేద్దాం అన్నయ్యకు"

"మనకంటే పెద్ద కులం వాళ్లయితే అన్నయ్యను అల్లునిగా ఒప్పుకోరేమో!"

"పోనీ చిన్న కులం వాళ్లయితే నువ్వు ఆ అమ్మాయితో అన్నయ్య పెళ్లి చేస్తావా?"

"నా విషయం కాదు గానీ మన బంధువులు కులాంతర వివాహానికి ఇష్టపడరేమో"

"పెళ్లి చేసుకునేది ఆ అమ్మాయి, మన అన్నయ్య అయినప్పుడు మధ్యలో బంధువుల అభ్యంతరం పట్టించుకోవలసిన అవసరమేముంది. అయినా చిన్న కులం, పెద్ద కులం అనేది ఎలా నిర్ణయిస్తారు? ఎవరు నిర్ణయిస్తారు? ఎందుకు నిర్ణయిస్తారు? మానవులందరూ సమానులనే భావనను అనేకమంది మహాత్ములు ప్రచారం చేశారు కదమ్మా. మన దేశంలో, మన రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం, మత స్వాతంత్ర్యం అనే విశిష్ట లక్షణాలు ఉన్నాయి కదమ్మా."

"అన్నయ్య మౌనంగా మన మాటలు వింటూ కూర్చున్నాడు. ఒక్క మాట మాట్లాడడంలేదు చూశావా" అంది తల్లి.

"అన్నయ్యకు వరకట్నం మీద దృష్టి మళ్లిందేమో... కలర్ టీవీ, ఫ్రిజ్, కూలర్, స్కూటర్, కారు, అందమైన మేడ, లక్షలకు లక్షలు వరకట్నం వగైరా వగైరాల గురించి ఆలోచిస్తున్నాడేమో..."

"శ్రావ్యా! ప్లీజ్ వరకట్నం గురించి గానీ, లాంఛనాల గురించి గానీ నాకు ఏ ఆలోచనా లేదే. నేను మగాన్నని, మగాళ్లందరూ వివాహం ముందో వెనుకో అవి కోరుకుంటారని, నేను కూడా అలాంటి వాడినేనని నువ్వనుకుంటున్నావు. కాని పెళ్లి విషయంలో నేను.. నేను ఆదర్శంగానే ఉంటాను."

"అయితే వరకట్నం ఇవ్వకపోయినా, లాంఛనాలు జరవకపోయినా ఈ అమ్మాయి వాళ్లు ఎంత పేదవాళ్లయినా, మన కులం కాకపోయినా పెళ్లి చేసుకుంటావా?"

"ఆమె ఇష్టపడితే చేసుకుంటాను"

"ఆ అమ్మాయి విద్యావంతురాలు కాకపోయినా చేసుకుంటావా?"

చంద్రం కొంచెం ఆలోచించి అన్నాడు "చేసుకుంటాను"

"మొన్న ఒక సంబంధం వస్తే చదువు లేదని వద్దన్నావు కదా!"

"ఈ అమ్మాయికి పాటలు పాడడం వచ్చు గనుక చదువు రాకపోయినా, చదువు నేను నేర్పగలను."

## ఏదర్థం?

సంసారపు అక్కరలకు
సంపాదన చేయకున్న
మనిషి సుఖానికేదర్థం?
  బాధ్యతల హోరుల్లో
  ఉపకారం చేయకున్న
  జీవితానికేదర్థం?
సౌకుమార్యపు పసిమొగ్గలు
మసిబారి మాగిపోతే
వికాసానికేదర్థం?
  అనురాగం శృతితప్పి
  ప్రేమబంధం బరువెక్కినపుడు
  బ్రహ్మైనా తలవంచే
  రక్తబంధానికేదర్థం?

## స్వార్థం

పొగమబ్బై కమ్ముకుంటూనే
పయనిస్తోంది
సౌఖ్యాలన్నీ అవసరాల సంద్రాలై
తృప్తి అలలపై తేలియాడుతున్న
కిరణాలవుతున్నాయి
మనిషిలోని మమత నుండి ఎగిరి
కిరణం ప్రసరించని చోటు వరకు
ఇంటి నుండి, మింటి దాకా
స్వార్థం, గర్జనలతో
బంధాలను బరువెక్కించి
మాలిన్యపు దారుల్లో
భూమంతా నిండిపోయి
శూన్యమంత ఆవహించి
ప్రతి మాటలో, ప్రతి కదలికలో
తాండవ నాట్యమాడుతూ
మానవత్వాన్ని హరించే
మంత్రమయ్యి ఆవహించింది

-సిరిసిల్లా గఫూర్ శిక్షక్

"ఆ అమ్మాయికి కూడా నేర్పగలిగే వాడవు కదా"

"నేను చెప్తున్నది నీకు అర్థం కావడంలేదా? నాకు నాలాగే గాత్ర మాధుర్యం ఉన్న అమ్మాయిని, పాటలు పాడే నేర్పు ఉన్న అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని ఉంది."

"ఇద్దరూ పాటలు పాడుతూ, కచేరీలు చేస్తూ, టీవీలలో ఛాన్సులు కొట్టేస్తూ, సినిమా రంగంలో స్థిరపడి పోదామనేగా నీ ఉద్దేశం" కొంటెగా నవ్వుతూ అంది శ్రావ్య.

"ఆ అమ్మాయి అందంగా లేకపోతే ఎలాగురా?" అంది తల్లి.

చంద్రం కొంచెం సేపు ఏదో ఆలోచించి అన్నాడు. "అందంగానే ఉంటుందని నా అభిప్రాయం"

"ఆమె కురూపి అయినా చేసుకుంటావా?" మరో ప్రశ్న సంధించింది శ్రావ్య.

"పోవే నీ ఆలోచనలన్నీ ఇలాగే ఉంటాయి.

## బదులీయని ప్రశ్న

**కం**టి నుంచి జాలువారుతూ ఓ బిందువు
నేస్తమా! నేనెందుకు పుట్టాను?
అని, నన్నడిగితే- ఫక్కున నవ్వుతోంటే
నవ్వుతున్న నన్ను చూసి మరో బిందువు కూడా
అదే ప్రశ్న- నేనెందుకు పుట్టాను? అంటూ
ఆనందానికీ, దుఃఖానికీ
నడుమ సమీరానివి నీవేనని ఎలా చెప్పను?
నేస్తం. వేదనలోనూ, రోదనలోనూ
హాస్యంలోనూ, లాస్యంలోనూ
ఆవేదనపు కినుకగా, మకరందపు తునకగా
అన్నిటా ఒకడుగు నీవే ముందుంటావని
నీకెలా చెప్పను?
నా ప్రశ్నకు బదులీయవా అంటే
చెప్పేలోగానే ఆవిరిగా కరిగిపోయావు
నేస్తం. మరోసారి కంటి నుంచి జారకముందే
నీకు బదులు చెప్పాలని
చేస్తానని ప్రతిజ్ఞ చేసుకుంటూనే ఉంటాను.
అదేం చిత్రమో-
నీ ప్రశ్నకు బదులీయని మాయ
నన్ను నిరంతరం కమ్మేస్తోంది
బ్రతుకు పొరలలో బంధిస్తోంది.

**-ఉలాపు బాలకేశవులు**

చిన్నమ్మ రానీ అడిగి తెలుసుకుందాం. ఆ అమ్మాయి ఏ విషయం తెలుసుకోకుండా మనం ఇలా సంభాషణ కొనసాగించడం బాగుండదేమో!" అంటూ చంద్రం అక్కడి నుంచి ఇంటి ముందుకు వెళ్లిపోయాడు.

❖ ❖ ❖

శారద భర్త కృష్ణమోహన్ ఉస్మానియా ఆస్పత్రిలో డాక్టర్. వాళ్లకు ఇద్దరూ కూతుళ్లే. రజని ఎంబీఏ పూర్తిచేసి ఏదో కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఉంది. పద్మిని బిటెక్ థర్డియర్ చదువుతూ ఉంది. ఎల్లుండి రజని పెళ్లిచూపులు. అబ్బాయి సుధాకర్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా ఉద్యోగం.

రజని పెళ్లిచూపుల సందర్భంగా నాలుగు రోజుల ముందుగా రమ్మంటే అలా వీలుకాక రెండు రోజుల ముందుగా వచ్చారు అనసూయ, ఆమె పిల్లలు చంద్రం, శ్రావ్య.

ఆమె భర్త మనోహర్ కరీంనగర్‌లో రెండు విద్యా సంస్థలు ఉన్న వీధిలో కిరాణం, జనరల్ స్టోర్ నడుపుతున్నాడు. పెద్ద దుకాణం, నలుగురు పనివాళ్లు అతని చేతికింద పనిచేస్తుంటారు. ఆయనకు ఎప్పుడూ తీరదు. ఉదయం ఎనిమిది గంటలకు షాపుకు వెళ్తే మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చి తిని, అరగంటసేపు రెస్ట్ తీసుకుని థర్మాస్ ప్లాస్క్‌లో టీ తీసుకొని వెళ్తే మళ్లీ రాత్రి పదిన్నర తర్వాత ఇంటికి చేరుకుంటాడు. షాపుకు ఇంటికి అర కిలోమీటర్ దూరం ఉంటుంది.

ఇంటి స్థలం ఇరవై సంవత్సరాల క్రితం కొని మరుసటి సంవత్సరమే ఇల్లు కట్టుకొని, పిల్లల చదువుల కోసం వాళ్ల స్వగ్రామమైన చింతల్‌ఠాణం వదలి ఇక్కడకు వచ్చి వ్యాపారం ప్రారంభించాడు. చింతల్‌ఠాణంలో వ్యవసాయ భూములు చాలావరకు అమ్మేస్తే, ఇక్కడ స్థలం కొని, ఇల్లు కట్టుకోగలిగాడు.

ఆరు సంవత్సరాల క్రితం షాపు అమ్మకానికి వస్తే కొనేశాడు. అదే ఏడాది కిరాయి భవనంలో నడుపు తున్న షాపును ఇక్కడికి మార్చేశాడు. మొదట్లో ఓ మాదిరిగా నడిచిన షాపు క్రమంగా అమ్మకాలు పెరిగాయి. అలా అతని వ్యాపారం మూడు పువ్వులు, పదహాలు కాయలుగా వర్ధిల్లుతోంది.

కొడుకు ఎదిగిన తర్వాత వ్యాపారం అతనికి అప్పగించాలని చూస్తున్నాడు మనోహర్. చంద్రం మాత్రం తాను సినీ రంగంలో గాయకుడిగా స్థిరపడా లన్న కోరికతో ఉన్నాడు. అతనికి మంచి కంఠస్వరం

ఉంది. పాటల పోటీలలో ఎప్పుడూ ఫస్టే. పాడుతా తీయగా ప్రోగ్రాంలో కూడా ఫస్ట్ వచ్చాడు. సినిమాలలో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నాడు.

ఒకసారి సుప్రీమ్ డైరెక్టర్ సురేంద్ర వర్మను, ఇంకోసారి దయానంద సాగర్‌ను, మరోసారి రవికృష్ణ తేజను కలసి వచ్చాడు. ఆ ముగ్గురూ చెప్పిన విషయం ఒక్కటే- ఇంకా సంగీత పరిజ్ఞానం పెంపొందించుకోవాలని. ఓ ఏడాది తర్వాత కలవమని.

అలాకాదని అతను మరో నలుగురైదుగురు చిన్న డైరెక్టర్లను, సంగీత దర్శకులను కలిసి వచ్చాడు. "కొత్త వాళ్లకు అవకాశం ఇస్తే మా సినిమా సక్సెస్ అవుతుందో లేదో తెలియదు కదండి. అసలే మావి చిన్న బడ్జెట్ చిత్రాలు" అంటూ చెప్పేశారు వాళ్లు.

సుచరిత తనకు జీవిత భాగస్వామి అయితే బాగుంటుందని అతని నిర్ణయం. ఇద్దరూ కలిసి మంచి సంగీత విధ్వాంసుని ఆశ్రయించి, సంగీత పరిజ్ఞానం పెంచుకోవచ్చని.

❖ ❖ ❖

ఆరోజు రజని పెళ్లిచూపులు.

పద్మిని చాలా తెలివి కల అమ్మాయి. పెళ్లిచూపుల సందర్భంలో అక్కకు ఎలాంటి దుస్తులు బాగుంటాయో, ఎలాంటి నగలతో ముస్తాబు చేయాలో అన్నీ తానే చూసుకోవాలని ప్రయత్నిస్తూ ఉంది. పద్మిని అక్కకు చేసే అలంకరణలో శ్రావ్య కూడా సహకరిస్తూ ఉంది.

పద్మిని, శ్రావ్య ఒకే నెలలో కొద్ది రోజుల తేడాతో జన్మించారు. అందుకే ఇద్దరూ ఒకరినొకరు పేర్లు పెట్టుకునే పిలుచుకుంటారు. చంద్రం మాత్రం రజని కంటె ఒక సంవత్సరం పెద్దవాడు.

ఇంటి ముందుకు కారు వచ్చిన శబ్దం వినిపించింది. చంద్రం చిన్నాన్న, చిన్నమ్మల వెంట ఇంటి ముందుకు వచ్చాడు. కారులో పెళ్లి కుమారుడు సుధాకర్, అతని తల్లిదండ్రులు సునీత, సురేందర్, తమ్ముడు సూర్యం వచ్చారు.

కృష్ణమోహన్ కారు దగ్గరకు వచ్చి కాబోయే వియ్యంకుడికి నమస్కరించి చేయి అందించాడు. శారద సునీతను ఆప్యాయంగా పలకరిస్తూ ఆహ్వానించింది. చంద్రం ముందుకు వచ్చి సుధాకర్, సూర్యంలను కలుసుకొని కరచాలనం చేశాడు.

ప్రయాణ విశేషాలు, బెంగళూరు ముచ్చట్లు అయ్యాక పెళ్లిచూపుల కార్యక్రమం ప్రారంభమైంది. ఎలాంటి వరకట్నాల ప్రసక్తి లేకుండా ఇద్దరికి ఒకరికి ఒకరు నచ్చడం వల్ల ఆ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

పద్మిని అంతకు ముందే "అక్క పెళ్లిచూపుల సమయంలో నీ పాటల కార్యక్రమం ఏర్పాటు చేస్తాను. నా వ్యాఖ్యానంలోనే నువ్వు పాటలు పాడాలి సుచరితక్కా" అంది. సుచరిత సంతోషంతో అంగీకరించింది.

సుచరిత పక్కింటి అమ్మాయి. ఆ ఇంటిని గత ఏడాదే కొన్నారు. సుచరిత, రజని డిగ్రీ నుంచి

## అక్షర విన్యాసం

అక్షరాలు వీక్షిస్తుంటాయి-
ఆ వీక్షణా నిరీక్షణాలలో
కరుణార్ద్ర దృక్కులు
కమనీయ రుక్కులు ప్రసరిస్తుంటాయి!
అక్షరాలు మాట్లాడుతుంటాయి-
ఆ మాటల ముత్యాల మూటల్లో
మమత సమతలు
మానవతా తళుకులు ప్రకాశిస్తుంటాయి!
అక్షరాల పాడుతుంటాయి-
ఆ పాటల తేటలలో
నాదస్వరాలు
నయాగరాలు పరిక్రమిస్తుంటాయి!
అక్షరాలు నడుస్తుంటాయి-
ఆ నడకల సొబగులలో
కాంతి రేఖలు
శాంతి శాఖలు పల్లవిస్తుంటాయి!
అక్షరాలు నవ్వుతుంటాయి-
ఆ నవ్వుల పువ్వుల్లో
మకరంద మధురిమలు
ముగ్ధ దరహాస మరులు పరిఢవిస్తుంటాయి!
అక్షరాలు క్రీడిస్తుంటాయి-
ఆ క్రీడల నీడల్లో
పిల్ల తెమ్మెరులు
మల్లె పందిరులు పరిమళిస్తుంటాయి!
అక్షరాలు ఆలోచిస్తుంటాయి-
ఆ ఆలోచనల నయనాంచనాల్లో
చైతన్య భావాలు
సామరస్య రాగాలు పలకరిస్తుంటాయి!

-సి. కామేశ్వరరావు

స్నేహితులే. సుచరిత వాళ్లు ఈ ఇంటికి వచ్చిన దగ్గర నుంచి ఇద్దరూ కలిసి కాలేజీకి వెళ్లి వచ్చేవారు. ఒకరి ఇంట్లో మరొకరు గంటల తరబడి గడిపేవారు. సుచరిత తల్లిదండ్రులు ఇద్దరూ డాక్టర్లే. డా॥ నిరంజన్, డా॥ నీరజ.

పెళ్లి చూసుల తర్వాత పద్మిని హడావిడిగా పాటల కార్యక్రమం ఏర్పాటు చేసింది. మైక్‌సెట్ అప్పటికే సిద్ధంగా ఉంచింది.

పాటలనగానే పెళ్లికొడుకు ముఖం సంతోషంతో వికసించింది. ఇక అతని తల్లిదండ్రుల విషయం చెప్పనక్కరలేదు. వాళ్లు తమ సంతోషాన్ని కరతాళ ధ్వనులతో వ్యక్తీకరించారు. ఇక అతని తమ్ముడైతే పాటకు అనుకూలంగా డాన్స చేస్తుంటాడు. ఈ పెళ్లిచూపుల సమయంలో బుద్ధిగా కూర్చోమని తల్లి దండ్రులు వారించడంతో మౌనంగా ఉండిపోయాడు.

సుచరిత అయిదు పాటలు పాడింది. అందరూ తన్మయత్వంతో చప్పట్లు కొట్టారు.

"మా అన్నయ్య చంద్రం మంచి గాయకుడు. సుచరితలాగే చక్కగా పాడతాడు. ఆ మధుర స్వరాన్ని ఇప్పుడు విని ఆనందించండి" అని పద్మిని ప్రకటించింది.

చంద్రం తనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. అందరితో పాటు సుచరిత కూడా చప్పట్లతో ఆనంద, అభినందనలను వ్యక్తీకరించింది. అది క్రీగంట గమనించిన చంద్రం తబ్బిబ్బయి పోయాడు. అతని మనస్సు మధురోహలతో నిండిపోయింది.

❖ ❖ ❖

చంద్రం సూచన మేరకు రజని సుచరిత ఇంటికి వెళ్లింది. "చరితా! మా అన్నయ్య చంద్రంను చూశావు కదా. అతని గురించి నీ అభిప్రాయం చెప్పు" అంది.

"చంద్రం మంచి గాయకుడు"అని సుచరిత బదులిచ్చింది.

"గాయకుడు సరే, మా అన్నయ్య ఒక మాట అడగమన్నాడు. మా అన్నయ్య నిన్ను ఇష్టపడుతున్నాడు. నీకు కూడా అన్నయ్య నచ్చితే పెళ్లిచూపులు ఏర్పాటు చేసుకోవచ్చు"

"ఇంత అకస్మాత్తుగా నా అభిప్రాయం అడిగితే ఎలా చెప్పేది. నేను ఆలోచించుకోవాలి. అమ్మా నాన్న ఇష్టపడాలి. నా తల్లిదండ్రులకు ఇష్టమైన అబ్బాయినే నేను కోరుకుంటాను. ఇంతకంటే నేనేమి చెప్పలేను" అంటూ ముగించింది.

❖ ❖ ❖

అనసూయకు సుచరిత బాగా నచ్చింది. ఆమె అభిప్రాయం మేరకు కృష్ణమోహన్, శారదలు డాక్టర్ నిరంజన్ ఇంటికి వెళ్లి ఆ దంపతులకు సుచరిత–చంద్రల విషయం చెప్పారు.

"ఇటీవలే ఈ ఇల్లు కొన్నాం. ఇప్పుడే మీ స్థాయికి తగినంత వరకట్నం ఇచ్చి పెళ్లిచేయలేమేమో..." అంది డాక్టర్ నీరజ.

"మా వదిన వాళ్లు మంచి వ్యాపారస్థులు. మా అన్నగారు వ్యాపారం యావలో పడి మా అమ్మాయి పెళ్లిచూపుల కార్యక్రమానికి కూడా రాలేకపోయారు. ఆయన చాలా మంచి వ్యక్తి. కష్టపడి వృద్ధిలోకి వచ్చాడు. మా అన్నా వదినలకు వరకట్నం విషయంలో ఎలాంటి పట్టింపులు ఉండవు. ఇక మా చంద్రం విషయానికి వస్తే, మంచి గాయకుడే కాదు, మృదు

## నేటి దేశభక్తులు (నానీలు)

దేశమును
ప్రేమించడమంటే
దేశ సంపద
మొక్కడమా భయ్యా!
　అడ్డదారిలో
　కోట్లు సందించావు
　కాటికి వస్తాయా!
　తమ్ముడా!
మంచి అన్నది
పెంచడమంటే
మంది కొంపలు
ముంచడమా సోదరా!
　గట్టి మేలు
　తలపెట్టడమంటే
　నమ్మించి
　గొంతులు కోయడమా బద్మాష్!
మరచిపోయింది
నేటితరం
ఎన్ని త్యాగాలు చేస్తే
వచ్చిందో స్వాతంత్ర్యం

–మల్లయ్య

స్వభావి కూడా. మీకు మావాడు నచ్చితే చెప్పండి, పెళ్లి చూపులు ఏర్పాటు చేసుకోవచ్చు" అన్నాడు కృష్ణమోహన్.

"మా సుచరితకు నచ్చితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ముందు ఆమె అభిప్రాయం తెలుసుకుందాం..." అన్నాడు డాక్టర్ నిరంజన్.

సుచరిత మీ ఇష్టమే తన ఇష్టమంది.

"మావాడు అమ్మాయికి నచ్చితే, కట్నం ప్రసక్తి లేకుండా పెళ్లిచేసుకుంటామని మా వదిన చెప్పింది."

"ఇంకేం, మాకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా మా అమ్మాయి పెళ్లి చేసే అవకాశం ఏర్పడిందన్న మాట. మీవంటి వారు పొరుగున ఉండడం మా అదృష్టం" అన్నాడు డాక్టర్ నిరంజన్.

నిరంజన్ కొంచెం సేపు ఆలోచించి "మన విషయం సరే, మీ అన్నగారి నచ్చడం ప్రధానం కదా! ఈలోగా ఆయనకు ఈ విషయం తెలియజేయండి. అందరికీ నచ్చితే దీపావళి తర్వాత మంచి రోజు చూసుకుని నిశ్చయ తాంబూలాలు మార్చుకుందాం. పెళ్లి వేసవిలో చేయవచ్చు" అన్నాడు.

❖ ❖ ❖

దీపావళి నాడు ఎవరో కాల్చిన తారాజువ్వ దురదృష్టవశాత్తు సుచరిత ఎడమ కంటిని తాకింది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. నయం కాకపోవడంతో ఎన్నో ఆస్పత్రుల చుట్టూ తిరిగారు. అయినా ఆమె కన్ను బాగుకాలేదు. కొన్ని వారాల తర్వాత రజని చంద్రానికి ఫోన్‌చేసి ఈ విషయం చెప్పింది.

చంద్రం ఏమీ మాట్లాడకుండా ఫోన్ పెట్టేశాడు. మరుసటి రోజు రజనికి ఫోన్‌చేసి "రజనీ! సుచరితకు ఒక కన్ను దెబ్బతిన్నందుకు నాకు చాలా బాధగా ఉంది"

"బాధగా ఉండడం సరే... పెళ్లిచూపులు అవీ అనుకున్నాం కదా..."

"ఏమని చెప్పమంటావు? కన్నుపోవడం ఆమె దురదృష్టం. ఇది బ్యాడ్ న్యూసే. నేను ఒంటికన్ను భార్యతో కాపురం చేయలేను. నేను సుఖపడలేను, ఆమెను సుఖపెట్టలేను. అందుకే నేనొక నిర్ణయానికి వచ్చాను"

"చెప్పన్నయ్యా"

"ఇంకా నీకు అర్థం కాలేదని నేను అనుకోవడం లేదు. సరే సూటిగా చెప్పేస్తాను. అది నిష్ఠూరమే మంచిది. నేను ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోలేను. ఆ అమ్మాయి విషయం తొలుత ఆసక్తి చూపింది నేనే. ఇప్పుడు ఇటువంటి పరిస్థితిలో నిరాకరించడం బాధ గానే ఉంది. అయినా తప్పదు. ఆమెకు, ఆమె తల్లి దండ్రులకు వీలుచూసుకుని చెప్పు."

❖ ❖ ❖

కొన్ని సంవత్సరాలు కాలగర్భంలో కలిసి పోయాయి.

గొంతులో ఏదో ఇబ్బందిగా ఉందంటే చంద్రాన్ని ఆస్పత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించారు ఆయన తల్లిదండ్రులు. గొంతు కేన్సర్‌గా నిర్ధారించారు డాక్టర్లు. ముంబయి తీసుకెళితే గుణం కల్పించవచ్చునని వారు సలహా ఇచ్చారు.

ముంబై డాక్టర్లు పరీక్షించి, స్వరపేటిక తొలగిస్తే ప్రమాదం తప్పించవచ్చునని స్పష్టం చేశారు. చేసేది లేక అంతా దానికి అంగీకరించారు. చంద్రం గొంతు శాశ్వతంగా మూగబోయింది.

❖ ❖ ❖

సుచరిత గాయని సినిమాలలో మంచి పేరు తెచ్చుకుంది. వేలాది పాటలు పాడింది. రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులను గెలుచుకుంది. లెక్కలేనన్ని సన్మాలు పొందింది. ఈ ఏడాది నంది అవార్డు ఆమెను వరించింది.

ఈ సందర్భం చంద్రం ఆమెను అభినందిస్తూ ఉత్తరం రాశాడు.

"సుచరితగారూ! నేను జీవితంలో పెద్ద పొరపాటు

## అమ్మ

అమ్మ ప్రేమ అవనిలో అమృతం
అమ్మను మురిపించి మరిపించడం మన కర్తవ్యం
ఆ దేవుడు అమ్మను పుట్టించింది మన కోసం
ఆ అమ్మ కోసం మనం ఎంత చేసినా కొద్దే
ఈ సృష్టిలో అమ్మను మించిన దైవం లేదు
ఈ పచ్చని ప్రకృతి వంటిది అమ్మ ప్రేమ
అమ్మ ప్రేమలో ప్రశాంతత ఆత్మీయత కలదు
అమ్మను బిడ్డలకు ఇచ్చే దైవ వరం
అమ్మ లేనిదే సృష్టి లేదు
అమ్మ కోసం పరితపించే బిడ్డకు
ఆటబొమ్మ అమ్మ కాలేదు
అమ్మ లేని జీవితం దేవుడిచ్చిన శాపం.

**-అందోలు ఉషాలత**

చేశాను. భగవంతుడు ఉన్నాడో లేదో తెలియదు గాని, ఉండి ఉంటే నాకు తగిన శిక్షే వేశాడు. దురదృష్ట వశాత్తు మీ ఎడమ కన్ను చూపు కోల్పోయింది. ఆ విషయం తెలిసి నేను బాధపడ్డ మాట వాస్తవం. కాని నాలో ఏదో మంచితనం లోపించడం వల్లనే ప్రమాదానికి ముందు మిమ్మల్ని పెళ్లిచేసుకొని, మీతో జీవితం గడపడానికి ఉత్సాహపడ్డవాడిని, ఆ తర్వాత ఆ ఆలోచనను మార్చుకుని మిమ్మల్ని, మీ తల్లిదండ్రులను నిరాశ పరిచాను. నా వైకల్య బుద్ధికి తగిన శిక్ష అనుభవిస్తున్నాను. కేన్సర్‌తో నా గొంతు మూగబోయింది. సినీ గాయకుడుని కావాలనుకున్న నా కల ఎండమావి అయింది. నేను మానసిక వైకల్యం

## నాకు జన్మనివ్వమ్మా

**అ**మ్మా! అమ్మా!
ఆకృతి దాల్చని నన్ను అంతం చేయొద్దు
పాలిథిన్ కవరులో పెట్టి బావిలో వేయొద్దు
అమ్మా! అమ్మా!
మణులడుగను మాన్యాలడగను
గుక్కెడు పాలిస్తే గొంతు తడుపుకుంటాను
నాకు జన్మనివ్వమ్మా
పంచభక్ష్య పరమాన్నాలడగను
పట్టెడన్నము చాలమ్మా / పట్టు బట్టలడుగనమ్మా
నీవు కట్టిపారవేసిన
చీర కొంగు పరికిణీ చాలమ్మా
నగలు కావాలని పేచీ పెట్టనమ్మా
గిల్టు నగలు చాలమ్మా / నాకు జన్మనివ్వమ్మా
కానీ ఖర్చు లేకుండా
సర్కారు బడిలో సదువుకుంటాను
నీకు పనిమనిషి ఖర్చు లేకుండా
అంట్లు తోముతా బట్టలుతుకుతా
వీపురుద్దుతా కాళ్లు పిసుకుతా
పాడుపడ్డ బావులు మా నిలయాలు కావద్దమ్మా
నాకు జన్మనివ్వమ్మా!
ఇందిరమ్మ నేనౌతా, ఝాన్సీరాణి నేనౌతా
ప్రతిభా పాటిల్ నేనౌతా ప్రగతిని సాధిస్తా
నాకు జన్మనివ్వమ్మా

*(ఆడ శిశువుల హత్య చేస్తున్నారని టీవీ వార్తల ద్వారా తెలుసుకుని స్పందించి ప్రాసిన కవిత)*

**-రేగులపాటి విజయలక్ష్మి**

కలిగిన స్వార్థపరుడుని. నేను మిమ్మల్ని పెళ్లి విషయంలో నిరాశ పరచిన ఆ రోజుల్లో క్షమాపణలు అడగలేకపోయాను. కాని మీలాంటి గొప్పవారిని, మంచి మనస్సు కలిగిన వారిని ఈనాడు చాలా నిజాయితీగా, మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నాను. మీరు నన్ను క్షమించగలిగితే ఒక స్నేహితునిగానైనా ఉండే అర్హత ఉంటే... ఉందని మీరు భావిస్తే జవాబు రాస్తారని ఆశిస్తున్నాను.

❖ ❖ ❖

చంద్రం గారికి,

జరిగిపోయిందేదో జరిగిపోయింది. మీరు బాధపడ వద్దు. జీవితం ఇంతే.. వెలుగులు, చీకట్లు. వెలుగు వచ్చిందని మనం సంతోషపడతాం. కాని అది ఎప్పుడూ ఉంటుందా? కాల గమనంలో వెలుగు తొలగి పోతుంది. చీకటి ఆవరించినప్పుడు బాధ కలిగే మాట వాస్తవం. కాని చీకటి మాత్రం శాశ్వతంగా ఉంటుందా? దాని కాలపరిమితి అయిపోగానే అంతరించిపోతుంది. మీ స్వరం మూగబోయిందని మీ చెల్లి ద్వారా తెలిసి బాధపడ్డాను. నేను సంపాదించిన డబ్బును సద్వినియోగం చేయాలనే ఉద్దేశంతో బ్లడ్ బ్యాంకు, ఐ బ్యాంకు స్థాపించాను. ఇటీవలే పనిచేసే వారందరికీ వాటాలు కల్పిస్తూ ఒక పరిశ్రమ స్థాపించాను. అది ఇప్పుడిప్పుడే వృద్ధిలోకి వస్తోంది.

చంద్రంగారూ, నీతులు చెబుతున్నానని అనుకో వద్దు. అంగవైకల్యం పొందినవారు ఎవరైనా సరే. వారి పట్ల జాలి, సానుభూతి చూపిస్తూ సహకారం అందించాలి. నన్ను పెళ్లిచేసుకోవడానికి నిరాకరించి నప్పుడు బాధపడ్డ మాట వాస్తవం. జీవితానికి పెళ్లే పరమావధి కాదని భావించాను. నా శక్తిసామర్థ్యాలను క్రోడీకరించి ఈ స్థితికి చేరుకున్నాను. నేను సంపా దించిన డబ్బంతా అంగవికలాంగులకే కేటాయించాలని నిశ్చయించుకున్నాను. పరోపకారం చేస్తూ సంతోషాన్ని, సంతృప్తిని పొందుతున్నాను.

మీరు గొప్ప ధనవంతులని విన్నాను. మూగ బోయిన గొంతు గురించి బాధపడుతూ కూర్చోకండి. అందులో కొంత భాగాన్ని నిరుపేదల కోసం వెచ్చిం చండి. అందులో ఉన్న ఆనందాన్ని అనుభవించండి. నా సూచన మీకు నచ్చుతుందని ఆశిస్తూ.. మీ శ్రేయస్సును కోరు -సుచరిత."

సుచరిత సూచనను అమలు చేయాలని నిశ్చ యించుకున్నాడు చంద్రం. ■